www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 9 డిసెంబర్ 2023
5
చిత్తూరు



యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి యాదమరి టీచర్స్



ప్రజాశక్తి-యాదమరి: ఏలూరులో జరుగు రాష్ట్ర యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశానికి యాదమరి నుండి జిల్లా కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో యూటీఎఫ్ సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు సమావేశంలో పాల్గొనడానికి పెద్ద సంఖ్యలో వెళుతున్నారు.

రైతన్నలు క'న్నీటి'పర్యంతం



తుపానుకు నేలవాలిన పంటలు

ప్రజాశక్తి - ఓజిలి

మిచౌంగ్ తుఫాన్ రైతులను నిండుగా ముంచేసింది. రైతు కంట కన్నీటి ధారను మిగిల్చింది. బలమైన గాలులతో విరుచుకుపడ్డ మిచౌంగ్ తుఫాన్ విధ్వంసం సష్టించింది. తుఫాను కారణంగా కళ్ళ ఎదుటే పంట వర్షతర్పణం అవడంతో రైతుల ఆవేదన వర్ణించలేనిది. ఈసారైనా అధిక దిగుబడులు వస్తాయని ఎంతగానో ఆశించిన రైతుకి నిరాశ ఎదురైంది. ఓజిలి మండల పరిధిలోని ఒక్క కురుగొండ గ్రామంలోనే సుమారు 500 ఎకరాల వరకు తీవ్ర నష్టం వాటిల్లింది. అధికంగా ప్రవహిస్తున్న మామిడి కాలువకు గండిపడి సుమారు 500 ఎకరాల వరకు మిరప,వరి ,సవక పంటలు నది ప్రవాహానికి కొన్ని ఎకరాలు నీట మునగక, మరికొన్ని ఎకరాలు నీటి ప్రవాహానికి

మామిడి కాల్వకు గండి
500 ఎకరాలు వర్షతర్పణం

కొట్టుకుపోయాయి. ఇనుగుంట గ్రామంలో రైతులు సాగు చేస్తున్న 7 ఎకరాల బొప్పాయి తోట మట్టిపాలయ్యింది. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వరి నాట్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. వందలాది ఎకరాల్లో నర్సరీ నీటి పాలయ్యింది. వేలాది రూపాయలతో వేలాది ఎకరాల్లో సాగు కోసం సిద్ధం చేసుకున్న భూములు తుపాను తాకిడికి అస్తవ్యస్తంగా తయారయ్యాయి. వరి నాట్లు వేసిన రైతులు ఒక్కొక్క ఎకరాకు సుమారుగా 20 నుంచి 30 వేల రూపాయలు వరకు పెట్టుబడి పెట్టిన రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు వర్షాల కోసం ఎదురుచూసిన రైతులు ఒక్కసారిగా మిచౌంగ్ తుఫాన్ అల్లకల్లోలంగా విరుచుకుపడ్డాది తుఫాను కారణంగా అధిక వర్షపాతం నమోదవ్వడంతో తీవ్రనష్టం వాటిల్లిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలకు పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని రైతన్నలు అధికారులను వేడుకుంటున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వివిధ పంటలపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు.

తుపానులో నష్టపోయిన...
అందరినీ ఆదుకుంటాం..!

- వారం రోజుల్లో న్యాయం చేస్తామని సిఎం హామీ
- బాల్రెడ్డిపాలెం -గంగనపాలెం వంతెనకు నిధులు
- 60వేల మందికి రూ.2.500 చొప్పున పరిహారం



పంట నష్టం వివరాలను సిఎంకు వివరిస్తున్న గూడూరు ఆర్డీవో

ప్రజాశక్తి - కోట, వాకాడు

మిచౌంగ్ తుపాను వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరినీ సకాలంలో ఆదుకుంటామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. వారం రోజుల్లో అందరికీ న్యాయం చేస్తామన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కోట మండలం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. అక్కడనుంచి కోటక్రాస్‌రోడ్డు మీదుగా వాకాడు మండలం బాలిరెడ్డిపాలెంలో వరద ముంపుకు గురైన ప్రాంతానికి చేరుకున్నారు. తుపాను బాధిత గ్రామస్తులు, రైతులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. బాల్రెడ్డిపాలెం గంగనపాలెం మధ్య ఉన్న వంతెన నిర్మాణానికి రూ.30 కోట్లు మంజూరు చేస్తామనాన్రు. జిల్లాలోని 60వేల మందికి రూ.2,500 చొప్పున నష్టపరిహారం, బియ్యం, పప్పు, ఆయిల్ కిట్లు అందుతాయన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామన్నారు. వర్షం వల్ల రంగు మారిన, తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. ప్రతి ఇంటికీ వాలంటీర్ వచ్చి రూ.2,500 ఇస్తారన్నారు. నష్టపోయిన రైతుకు 80శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తామన్నారు. యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నామన్నారు. ఏదైనా సమస్య ఉంటే హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంటుందన్నారు. పర్యటన అనంతరం సిఎం కాన్వాయ్ ద్వారా తిరిగి విద్యానగర్‌కు చేరుకుని హెలిప్యాడ్ సమీపంలో కోట మండలంలోని ముఖ్య నాయకులు కొడవలూరు ధనంజయరెడ్డి, చేవూరి నాగేశ్వరరావు, నేదురుమల్లి హరిచంద్రరెడ్డి, కోట ఎంపిపి దాసరి అంజమ్మ, జడ్‌పిటిసి దాసరి కోటయ్యలను మండలంలో తుపాను నష్టం వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం 1.25 గంటలకు కోట మండలం నుంచి బాపట్లకు బయల్దేరి వెళ్లారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత ఉన్నారు. సిఎంకు వీడ్కోలు పలికిన వారిలో తిరుపతి, నెల్లూరు జిల్లాల కలెక్టర్లు కె.వెంకటరమణారెడ్డి, ఎం.హరినారాయణ, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, తిరుపతి ఎంపి ఎం.గురుమూర్తి, నెల్లూరు జిల్లా జడ్‌పి ఛైర్‌పర్సన్ అరుణమ్మ, ఎంఎల్‌సిలు మేరిగ మురళి, కల్యాణచక్రవర్తి, సత్యవేడు, గూడూరు, సూళ్లూరుపేట, ఆత్మకూరు ఎంఎల్‌ఎలు ఆదిమూలం, వరప్రసాద్, సంజీవయ్య, విక్రమ్‌రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గం వైఎస్‌ఆర్ సిపి ఇన్‌ఛార్జి రాంకుమార్‌రెడ్డి, గూడూరు నాయకులు పొనక దేవసేనమ్మ ఉన్నారు.

ఇసుక మేట..
రైతన్న గుండెకోత..

- తుపానొచ్చిన ప్రతిసారీ ఇంతే
- శాశ్వత పరిష్కారం లేదా..?



నదీ ప్రవాహానికి కొట్టుకుపోయిన పొలాలు

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ

కాళంగి నది ఉగ్రరూపం దాదాపు వంద ఎకరాల్లో అన్నదాతకు గుండెకోత మిగుల్చుతోంది...తుపాను వచ్చిన ప్రతిసారీ పొలాలన్నీ ముంపుకు గురవడం, బెత్తెడు మందాన ఇసుక మేట వేయడం, దీన్ని సరిజేసుకోడానికి నాలుగైదు లక్షలు ఖర్చవడం షరా మామూలయ్యింది.. శాశ్వత పరిష్కారం చూపాలంటూ అన్నదాతలు ఈసారి పట్టుబడుతున్నారు. ప్రతి ఏటా ఇసుక మేటలతో సేద్యం చేయలేమని వాపోతున్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ మండలం పల్లమాల పంచాయతీ రెవెన్యూకు చెందిన పేద రైతుల పొలాలు కాళంగి నది పరీవాహక ప్రాంతానికి ఆనుకుని ఉన్నాయి. ఈసారి తుపాను సృష్టించిన బీభత్సానికి దాదాపు వంద ఎకరాలలో ఇసుక మేటలు ఏర్పడ్డాయి. పంట పొలాలు ఎడారులను తలపిస్తున్నాయి. తుపాను శాంతించి నాలుగు రోజులైనా ఆ ప్రాంతాలకు వెళ్లలేని పరిస్థితని రైతులు వాపోతున్నారు. కాళంగి నది పొంగిపొర్లడంతో వేల లక్షల టన్నుల ఇసుక గులకరాళ్లు పొలాల వైపు దూసుకొచ్చి పంట పొలాలు మాయమై ఎడారిగా మారింది.

1970లో అప్పటి ప్రభుత్వం రైతు కూలీలకు పల్లమాల రెవెన్యూలో 220 ఎకరాలు సొసైటీ భూమిని సాగు చేసుకోమని ఇచ్చింది. అప్పటినుంచి ఇప్పటివరకూ ఏదో ఒక విపత్తుకు గురవుతూ నష్టపోతూ ఆర్థికంగా చితికిపోతూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. అర్ధ శతాబ్దంగా శాశ్వత పరిష్కారం కావాలని పాలకులను, అధికారులను అడుగుతూనే ఉన్నారు. కానీ ఏ ప్రభుత్వమూ వీరి గోడు వినలేదు.

కల్వర్టు నిర్మించాలి : గోపాల్‌రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి

కాళంగి నది పరీవాహక ప్రాంతంగా 220 ఎకరాల సొసైటీ భూమి ఉంది. ఈ ప్రాంతంలో ఒక కల్వర్టు నిర్మిస్తే సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుంది. దీనికి అయ్యే ఖర్చు 50 లక్షలు మాత్రమే. అయితే ప్రతి ఏటా రైతులు నష్టపోతున్నది దీనికి మించి ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చే పరిహారం పంట నష్టానికి మాత్రమే ఉంటుంది. ఇది పంట నష్టమే కాదు, పొలాల్లో ఇసుక మేట వేసి, తిరిగి పంటకు అనువుగా మార్చుకోవాలంటే లక్షల్లో ఖర్చు అవుతుంది. ఇలాంటి ఘటనలే రైతన్న ఆత్మహత్యలకు కారణమవుతున్నాయి. అధికారులు గుర్తించి వీరి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

ఓటరు జాబితా అభ్యంతరాలను పరిష్కరిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎలక్టోరల్ అబ్జర్వర్ డాక్టర్ పోలా భాస్కర్

▶▶ జిల్లా కలెక్టర్, ఎన్నికల అబ్జర్వర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఓటరు నమోదు, అవకతవకలకు సంబంధించి రాజకీయ పార్టీల అభ్యర్థలను స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ డాక్టర్ పోలా భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2024పై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్‌తో కలసి ఏఈఆర్‌ఓలు, తహశీల్దార్లు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2024 ప్రక్రియకు సంబంధించి సంబంధిత ఈఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు, తహశీల్దార్లు, బిఎల్‌ఓలు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో క్లెయిముల పరిష్కారంలో బిఎల్‌ఓలు, బిఎల్‌ఏలు సమన్వయంతో పనిచేయాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బిఎల్‌ఏలను నియామకం కొరకు జాబితాలను ఎన్నికల అధికారికి సమర్పించాలన్నారు. ఓటర్ల జాబితా తయారీపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. యువ ఓటర్ల నమోదు ప్రక్రియలో జిల్లా మెరుగైన స్థానంలో కలదని, ఇందుకు సంబంధించి అందిన క్లెయిములను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలన్నారు. రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. బల్క్‌గా వచ్చే క్లెయిముల పరిష్కారంలో త్రిసభ్య కమిటీ పరిశీలించిన అనంతరం కమిటీ నిర్ణయం మేరకు చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయపార్టీల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేస్తూ అభ్యర్థనలను పరిష్కరిస్తామన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని 7 నియోజకవర్గాలలో మొత్తం 15,49,152 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 7,63,671 మంది పురుషులు, 7,81,887 మంది స్త్రీ ఓటర్లు, 108 మంది ట్రాన్స్ జెండర్లు, 3,486 మంది సర్విస్ ఓటర్లు ఉన్నారని, 1,762 పోలింగ్ స్టేషన్‌లకు 1,762 బిఎల్‌ఓలను, ప్రతి 10 పోలింగ్‌స్టేషన్‌లకు ఒకరు చొప్పున 176 సూపర్ వైజర్‌లను నియమించడం జరిగిందన్నారు. వీరితో పాటు 422 మంది విఆర్‌ఓలు, 74 మంది విఆర్‌ఏలను, 1,025 మంది గ్రామ/వార్డ్ సచివాలయ సిబ్బందిని నియమించామన్నారు. పోలింగ్‌స్టేషన్‌ల వారీగా రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు బిఎల్‌ఏలను ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2024లో భాగంగా 10 అక్టోబర్ 2023న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేశామని, ఇందులో అభ్యంతరాల స్వీకరణకు 27 అక్టోబర్ 2023 నుండి 09 డిసెంబర్ 12 వరకు సమయం ఇవ్వడం జరిగిందన్నారు. నవంబర్ 4, 5, డిసెంబర్ 2, 3 తేదీలలో ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులపై ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా చేసి 05 జనవరి 2024న తప్పులు లేని తుది జాబితాను విడుదల చేయడానికి కృషి చేస్తామన్నారు. ఫారం-6, 7, 8ల ద్వారా క్లెయిమ్‌లను స్వీకరించడం జరుగుతున్నదని, వీటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదన్నారు. జనవరి 1, 2024 నాటికి 18 సం.లు నిండే యువత ఓటరుగా నమోదు చేసుకునేందుకు కళాశాల యందు స్వీప్ యాక్టివిటీ నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో జెసీ శ్రీనివాసులు, ఇంచార్జ్ డిఆర్‌ఓ శివయ్య, చిత్తూరు, నగరి, పలమనేరు ఆర్డిఓ లు చిన్నయ్య, సుజన, మనోజ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ భవానీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్న, టిడిపి ప్రతినిధులు పులివర్తి నాని, దొరబాబు, మురళిమోహన్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి పరదేశి, సిపిఎం ప్రతినిధి గంగరాజు, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఉదయకుమార్, ఇతర గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీ నాయకులు

ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేస్తే ఊరుకోం

- వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ శ్రీనివాసరావు



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు మండలం తేనెబండ సర్వే నెంబరు 282/2, రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్యపనుల శాఖకు కేటాయించిన స్థలాన్ని గురువారం జెసిబిలతో చదును చేసిన కబ్జాదారులు. విషయం తెలుసుకున్న వెంటనే వాణిజ్య పనులు శాఖ అసిస్టెంట్ కమిషనర్-1 శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్-2 వరలక్ష్మి దేవి, పలమనేర్ అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్‌రెడ్డి, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లు, జీఎస్టీ ఆఫీసర్స్, సీనియర్ అసిస్టెంట్లు, పలువురు ఉద్యోగులు, వాణిజ్య పనులశాఖ కార్యాలయం మేనేజర్ శ్రీనివాసులురెడ్డి, వాణిజ్య పనులశాఖ అధ్యక్షుడు రాజేష్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం శుక్రవారం పరిశీలించారు. తమకిచ్చిన స్థలంలో ఎవరో రాత్రికి రాత్రి చదును చేస్తున్నారని. దీనిపైన పోలీస్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

హైలెవల్ బ్రిడ్జి నిర్మించండి : సిపిఎం



ప్రజాశక్తి - కెవిబిపురం

రాజుల కండ్రిగ నుండి ఎగువపూడి గ్రామాలకు వెళ్లే కాలంగి నదిపై శాశ్వత ప్రాతిపదికన హైలెవల్ బ్రిడ్జిని నిర్మించాలని సిపిఎం సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి దాసరి జనార్ధన్, కె వి బి పురం మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు, ఎగువపూడి శాఖ కార్యదర్శి శంకరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఎగువపూడి, పోలినాయుడు కండ్రిక, పూడి సి.కే.పురం, వధి పాలెం గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున రాజుల కండ్రిగ సమీపాన గల కాలంగి నది వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వర్షాలు వచ్చినప్పుడు అంతా కాంట్రాక్టర్ల లాభాల కొరకు తాత్కాలికంగా మట్టి పోసి మళ్లీ వర్షాలు వచ్చిన తర్వాత పోసిన మట్టి వరదలకు కొట్టుకపోతే మళ్లీ కాంట్రాక్టర్లకు లక్షల రూపాయలు వెచ్చించి మట్టి పోసే పరిస్థితి ప్రతి సంవత్సరం కొనసాగుతున్నదని, వర్షాకాలం వస్తే తమ బాధలు వర్ణనాతీతమని, వర్షాకాలం మొదలైతే గర్భిణీ స్త్రీలు, వద్ధులు ఎవరికైనా ఆరోగ్యం పాడైతే ఎటు పోలేక ప్రాణాలు కోల్పోతున్నామని, ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దష్టికి, ప్రజా ప్రతినిధుల దష్టికి తీసుకెళ్లినా హామీలు ఇస్తారు తప్ప అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి శాశ్వతంగా హైలెవల్ బ్రిడ్జి నిర్మించి, నాలుగు గ్రామాల ప్రజలకు దారి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

రూ.50 లక్షల భూమి హాంఫట్



కబ్జాకు గురైన ప్రాంతంలో వేసిన ఫెన్సింగ్

ప్రజాశక్తి -సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్షణ కరువయ్యింది. ఇప్పటికే ఈ పంచాయతీ సంబంధించిన విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైనట్టు ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల అండతో భూబకాసురులు ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవడంలో వెనుకాడడం లేదు. కొంత పట్టా భూములు ఉంటే చాలు పక్కనే ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అందులో పాగావేయడం షరా మామూలుగా మారిపోయింది. ఇందుకు చెన్నేరి, పుదుకుప్పం సరిహద్దులో ఆక్రమణకు గురి అవుతున్న విలువైన ప్రభుత్వ భూములే నిదర్శనంగా నిలుస్తోంది. సత్యవేడు నుంచి ఊతుకోట ప్రధాన మార్గంలో ఓ ప్రైవేట్ ఫామ్ హౌస్కు సమీపంలో సత్యవేడు పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడికి సంబంధించి కొంత స్థలం ఉంది. మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న ఈ స్థలంలో ప్రస్తుతం తారు మిక్సింగ్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మిక్సింగ్ ప్లాంట్

'చెన్నేరి' ప్రభుత్వ భూములకు రక్షణ కరువు

ఏర్పాటు స్వంతంగా చేసుకుంటున్నారా? లీజుకు ఏమైనా ఇచ్చారా అన్నది తెలియాల్సి ఉంది. అయితే ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని కంచె నిర్మాణం చేయడం విమర్శలకు దారి తీస్తోంది. సర్వే నెంబరు 224/1 సిలో దాదాపు 80 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కంచెను నిర్మించేశారు.ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి దాదాపు 50 లక్షల రూపాయలు విలువ చేస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. పైగా ప్రధాన రోడ్డు మార్గానికి ఆనుకొని ప్రభుత్వ భూమి ఉండడంవల్ల దీని విలువ కూడా భారీ స్థాయిలో ఉంటుంది. అయితే మిక్సింగ్ ప్లాంట్ ఏర్పాటు ముసుగులో యథేచ్ఛగా ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని స్వంత స్థలంలో కలిపేసుకోవడం విమర్శలకు దారితీస్తోంది. ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని దర్జాగా కంచెను నిర్మించినా సంబంధిత రెవెన్యూ అధికారులు చోద్యం చూడడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైగా పంచాయతీ అధికారులు సైతం ప్రేక్షక పాత్ర వహించడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. రాజకీయ అండదండలతో ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా ఆక్రమించుకోవడం ఇక్కడ సర్వసాధారణంగా మారిపోతుంది. ఇప్పటికైనా సంబంధిత సత్యవేడు రెవెన్యూ అధికారులు దీనిపై స్పందించి సత్యవేడు టు ఊతుకోట ప్రధాన రోడ్డు మార్గంలో చెన్నేరి సరిహద్దు వద్ద ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడడానికి తగు చర్యలు తీసుకోవడంతో పాటు కంచెను తొలగించి ప్రభుత్వ భూమికి విముక్తి కలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

తుపాను బాధితులను ఆదుకోండి

కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్



ప్రజాశక్తి - గూడూరు టౌన్ వర్షాలు తగ్గి మూడు రోజులు అవుతున్నా గూడూరు శ్రామిక్ నగర్‌లో సమస్యల పరిష్కారానికి అధికారులు గాని, నాయకులు గాని ఎవరూ స్పందించక పోవడం శోచనీయమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ వెల్లడించారు. భారీ వర్షాలతో గూడూరు పట్టణంలో దెబ్బతిన్న శ్రామిక్ నగర్ లో చింతా మోహన్ పర్యటించారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు పంటా శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

నాణ్యతే ప్రామాణికం


మధ్యాహ్న భోజన వడ్డింపును పరిశీలిస్తున్న ఎంఈఓ

ప్రజాశక్తి-సోమల: నాణ్యతే ప్రామాణికంగా మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు వడ్డించాలని ఎంఇఓ శివరత్నమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇరికిపెంట గ్రామంలో మండల ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును గుర్తించారు. రుచికరమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఆ తరువాత విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు వివరాలను ఆరాతీశారు. విద్యార్థులు రాస్తున్న ఎస్ఏ-1 పరీక్షను పరిశీలించారు.

గ్రంథాలయ పుస్తకాలు పంపిణీ



ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో శుక్రవారం తెలుగు సాహిత్య సమితి అధ్యక్షుడు తులసినాధ నాయుడు ఆధ్వర్యంలో గ్రంథాలయ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి వద్ద ఒక మంచి పుస్తకం ఉంటే అది వందమంది స్నేహితులతో సమానం అన్నారు. కార్యక్రమంలో ఎంఇఓ వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

- సిహెచ్‌వో లక్ష్మీనారాయణ



ప్రజాశక్తి-యాదమరి: జ్వరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లేని పక్షంలో అవి ప్రాణాంతకంగా మారుతుందని యాదమరి సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 180 కొత్తపల్లి గ్రామంలో ప్రజలకు జ్వరాలు, అంటు వ్యాధులపై అవగాహన కల్పించారు. సిహెచ్‌ఓ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉన్నప్పుడే దోమలు వ్యాపించకుండా ఉంటాయన్నారు. ప్రధానంగా దోమ కాటువలనే ప్రాణాంతకమైన మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా లాంటి జ్వరాలు వ్యాపిస్తాయన్నారు. ఎంఎల్‌హెచ్‌పి విష్ణు ప్రియ, మహిళా ఆరోగ్య కార్యకర్త విమల, ఆశా కార్యకర్త మునిలక్ష్మి పాల్గొన్నారు.

తుపాను బాధిత వరి రైతులకు సూచనలు



ప్రజాశక్తి-సోమల: మండలంలో ఇటీవల మిచాంగ్ తుపాను కారణంగా వరిపైరు సాగు చేసిన రైతుల పొలాల్లో పైరు నేలకు ఒరిగి వడ్లు మొలకలు వస్తున్న కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలలో భాగంగా శుక్రవారం వ్యవసాయ శాఖ ఏడి శివకుమార్ రెడ్డి, సోమల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో పలువురి రైతులకు చెందిన వరి పైరులో ఉప్పు ద్రావణం పిచికారి ఏ విధంగా చేయాలో వారికి ప్రయోగం ద్వారా చూపించారు. పలు సలహాలను అందజేశారు. తడిసిన వరి గింజలు మొలకరాకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయించి తదుపరి చేపట్ట వలసిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భూ సమస్య పరిష్కారానికి తెర



ప్రజాశక్తి-చౌడేపల్లి: అంబేద్కర్ భవనం వద్ద భూ సమస్యను జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజ్యలక్ష్మి పరిష్కారం చూపినట్లు అంబేద్కర్ భవన వ్యవస్థాపక అధ్యక్షులు బ్యాంకు రెడ్డెప్ప తెలిపారు. శుక్రవారం డిప్యూటీ డైరెక్టర్ రాజ్యలక్ష్మి అంబేద్కర్ భవనం వద్దకు వచ్చారు. స్థలాన్ని పరిశీలించి గ్రామ పెద్దల సమక్షంలో పార్కింగ్ సమస్యతో పాటు సీసీ రోడ్డు నిర్మాణానికి రాజ్యలక్ష్మి పరిష్కారం వ్యక్తం చేసినట్లు బ్యాంకు రెడ్డెప్ప తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, శ్రీరామ్, గోపి, వార్డెన్ సురేష్‌రెడ్డి, బోయకొండ ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీదేవి, చిన్నరాయుడు, డిష్ సూరి, తాతయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పాఠశాలలకు చేరిన క్రీడా సామగ్రి



ప్రజాశక్తి-సోమల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం క్రీడా సామగ్రిని సరఫరా చేసింది. అవి శుక్రవారం ఆయా పాఠశాలలకు చేరుకున్నాయి. ఇందులో ఫైబర్ క్రికెట్ బ్యాట్, స్టంపులు, టెన్నిస్ బాల్, వాలీబాల్, హ్యాండ్ బాల్, స్కిప్పింగ్ రోప్‌లు ఇంకా పలు రకాల క్రీడా సామాగ్రి పాఠశాలకు చేరాయి. వీటితో పిల్లలకు పలు క్రీడల నేర్పించేందుకు అవకాశం ఉందని తద్వారా పిల్లలు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోగలరని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు.

'ఆశా'లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: న్యాయపరమైన ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమాన్ని ఆ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత అధ్యక్షులు గీత అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఆశా కార్మికుల సమస్యల పరిష్కరించి వేతనాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించి పని భారం తగ్గించాలని అనేక డిమాండ్లతో ప్రభుత్వాన్ని కోరుతున్న స్పందించలేదు, అందువలన రాష్ట్ర సమితి పిలుపు మేరకు కలెక్టరేట్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో చందామరి, చంద్ర, రమాదేవి, ఉషారాణి, మాధవి, మమత, దివ్యభారతి, ఆరంజి, పద్మజా, పవిత్ర, తదితరులు పాల్గొన్నారు.

క్రియేటివ్ ఫెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ




ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: యాదమరి మండలంలోని మోర్దానపల్లి పీఈఎస్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం అక్యూటి థింకర్స్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఆరని రాజేష్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ఆదాయపు పన్ను, అసెస్మెంట్ ప్రొసీజర్ గురించి, జిఎస్టి గురించి, సీఏ, టాలీ వంటి అనేక అంశాల గురించి, ముఖ్యంగా కామర్స్ కోర్సుపై అవగాహన కలిగే విధంగా, దాని అవసరాన్ని 10వ తరగతి విద్యార్థులందరూ తెలుసుకొనేలా చాలా విషయాలు చెప్పారు. కార్యక్రమంలో క్రియేటివ్ ఫెస్ట్‌లో భాగంగా విద్యార్థులకు క్విజ్, ఎస్సే రైటింగ్, ఎలక్యూషన్, పోస్టల్ ప్రెసెంటేషన్, కొలేజ్ మొదలగు అంశాలపై పోటీలు నిర్వహించి, వీటిలో గొప్పగా రాణించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి పరమహంస విద్యాలయ, ఇమాసిస్ మొదలగు పాఠశాలల నుండి దాదాపుగా 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాట్రన్ వైవి కృష్ణబాబు, కో పాట్రన్ మదన్మోహన్, కన్వీనర్ సి.జ్యోత్స్న, కో కన్వీనర్ రజనీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం


సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

ప్రజాశక్తి-సోమల: విద్యార్థుల పట్ల తమ తల్లిదండ్రుల పర్యవేక్షణ ఎంతో అవసరం అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర నాయుడు అన్నారు. శుక్రవారం కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి అలవాట్లు, నడవడిక పట్ల తల్లిదండ్రులు నిత్యం పర్యవేక్షించాల్సి అవసరం ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయరాం, అధ్యాపకులు శివయ్య, గౌతం వెంకటసుబ్బయ్య, సత్యనారాయణ, రవీంద్రరెడ్డి, వెంకటరమణ నాయక్, శ్రీకాంత్, సుధా, తదితరులు పాల్గొన్నారు.

తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవు



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: తప్పతాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మోహన్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక చెక్‌పోస్టు వద్ద డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. వాహనదారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ చిన్నస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

ప్రజాశక్తి-రామకుప్పం: పంచాయతీలలో రికార్డులు పక్కాగా ఉండాలని సిబ్బందికి ఎంపీడీవో రాధాకృష్ణ సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయం, వ్యయం, అభివృద్ధి, ఆడిట్ కార్యక్రమాలు పంచాయతీకి సంబంధించిన ప్రతి ఒక్కటి సక్రమంగా రికార్డులు నమోదు చేయాలని తెలిపారు.

పరీక్షా కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ఎస్ ఏ 2 పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాలను ఎంఈఓ 2 తనిఖీ చేశారు. మండలంలోని రాగి మాను పెంట ఉన్నత పాఠశాలలో ఎంఈఓ 2 రమేష్ పరీక్షా కేంద్రం అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు కచ్చితత్వంగా నిర్వహించాలని పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు చోటు లేదని విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే పరీక్షలని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనంను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు : ఎంపీపీ



ప్రజాశక్తి-పెద్దపంజాణి: అర్హత గల ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు ఎంపీపీ రెడ్డెప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని రాయలపేట, కోగిలేరు సచివాలయ పరిధిలో ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పారదర్శకంగా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పథకాలు అలాగే కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైసీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాగారెడ్డి, బాబు, అంజమ్మ, తమ్మిరెడ్డి, రహ్మతుల్లా, సర్పంచులు అరుణ మునిరాజ, రమేష్‌బాబు, రవికుమార్, ఎంపీటీసీ పరందామ తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండలంలోని నల్లంగాడు సచివాలయం సర్పంచ్ ధనంజయరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పిటిసి సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, ఎంపిటిసి శ్యామల, నాయకులు రామచంద్రారెడ్డి, పాలాక్షి రెడ్డి, కిషోర్, కుమార్‌రెడ్డి, భరత్ కుమార్ పాల్గొన్నారు.

చిత్తూరుఅర్బన్: 41వ డివిజన్(తోటపాళ్యం) సచివాలయంలో శుక్రవారం నగర అధ్యక్షులు జ్ఞాన జగదీష్ అధ్యక్షతన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ వెంకట్, నాయకులు సీతాపతి పాల్గొన్నారు.



'గ్రామాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం'

- ఇంటింటి ప్రచారంలో మాజీ మంత్రి



ప్రజాశక్తి-పెద్దపంజాణి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ మంత్రి అమరనాథ్ అన్నారు. మండలంలోని చలమంగళం, రాయలపేట పంచాయతీలలో శుక్రవారం ఆయన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంతో ప్రజలతో మమేకమైయ్యారు. టీడీపీ ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను వివరించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉండడాన్ని పలువురు మాజీ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. గతంలోనే రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని అయితే ఇప్పటి నాయకులు పబ్బం గడుపుకొని అభివృద్ధిని విస్మరించారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హామీలన్నీ అమలు చేయడమే కాకుండా రోడ్డు సమస్యలు తీరుస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్, చలపతి, భాస్కర్, ప్రభాకర్, కృష్ణప్ప, బావాజాన్, మురహరిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ముబారక్, నాగరాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీలో టీడీపీ నేత థామస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం పచ్చికాపలంలో ఇంటింటికీ వెళ్లి మినీ మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌మురళి, చెంగల్‌రాయలరెడ్డి, రాజశేఖర్‌వర్మ, సుధాకర్, వెంకటరమణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, గుండయ్య పాల్గొన్నారు.

చిత్తూరుఅర్బన్: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తే అమలు చేసే ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నట్టు తెలుగుదేశం నాయకులు దొరబాబు తెలిపారు. శుక్రవారం 46వ డివిజన్ పాంచాలిపురంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

ప్రజాశక్తి-కార్వేటినగరం: మానవ హక్కుల పరిరక్షణ పౌరులందరిపై ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, రాజనీతి శాస్త్ర విభాగము సంయుక్తంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంలో భాగంగా "మానవ హక్కుల పరిరక్షణ"పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకొని ప్రవర్తించాలన్నారు. మానవ హక్కుల సార్వత్రిక తీర్మానాన్ని గురించి రాజనీతి శాస్త్ర విభాగాధిపతి కార్తీక్ తెలియజేశారు. భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించేందుకు కొన్ని హక్కులు ఉంటాయని, కొన్ని సందర్భాలలో సమాజం కూడా ఈ హక్కులను హరించి వేస్తుందని, కనుక మానవ హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయరెడ్డి తెలియ జేశారు. అనంతరం విద్యార్థులు అందరి చేత మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, డాక్టర్ హరిబాబు, లావణ్య, భార్గవి, విశ్వనాధ రెడ్డి, జోగి ప్రసాద్ పాల్గొన్నారు.

శ్మశానానికి ఎలక్ట్రికల్ బర్నర్ వితరణ

దాతృత్వం చాటుకున్న జీజేఎం చారిటబుల్ ట్రస్ట్ అధినేత



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఆర్యవైశ్య సంఘం, లైన్స్ గోల్డ్ సంయుక్తంగా స్థానిక కైలాసపురం స్మశాన వాటిక వద్ద ఏర్పాటు చేస్తున్న అత్యంత ఆధునిక స్మశాన వాటిక నిర్మాణంలో జీజేఎం చారిటబుల్ ట్రస్ట్ భాగస్వామ్యం అవుతూ రూ.40 లక్షల విలువ చేసే ఎలక్ట్రికల్ బర్నలను ట్రస్ట్ అధినేత జగన్మోహన్ నాయుడు ఎంతో దాతృత్వంతో అందించారు. ఈ మేరకు స్థానిక తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జీజేఎమ్ ట్రస్ట్ అధినేత జగన్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రజాసేవలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాను పుట్టిన జిల్లా ప్రజలకు తన వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. ఎంతో దాతృత్వంతో రూ.40 లక్షలతో ఎలక్ట్రికల్ బర్నర్ను అందించిన జీజేఎం ట్రస్ట్ అధినేతను ఆర్యవైశ్య సంఘం, లైన్స్ గోల్డ్ ప్రతినిధులు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు పులివర్తి నాని, ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మాజీ మేయర్ కటారి హేమలత పలువురు తెలుగుదేశం నాయకులు జీజేఎం ట్రస్ట్ చెన్నకేశవ నాయుడు, ఆర్యవైశ్య సంఘం లైన్స్ గోల్డ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

శిక్షణ గజరాజులపై మదపుటేనుగు దాడి!

- ఏనుగుల సందర్శన కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ భరత్
- అప్రమత్తంగా ఉండాలని అటవీ సిబ్బందికి సూచన



ప్రజాశక్తి - రామకుప్పం: మండల పరిధిలోని ననియాల వద్ద ఎకో టూరిజం, ఏనుగుల సందర్శన కేంద్రాన్ని చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ పరిశీలించారు. శుక్రవారం అడవి నుంచి వచ్చిన మదపుటేనుగు సందర్శన కేంద్రంలో ఉన్న వినాయక్ ,జయంత్ అనే ఏనుగుల వద్దకు వెళ్లేందుకు సోలార్ కంచెను ధ్వంసం చేసి ప్రవేశించింది. ఇందులో ఉన్న జయంత్ అనే ఏనుగు ను దంతాలతో స్వల్పంగా గాయ పరిచింది. శిక్షణ ఏనుగులను గొలుసులతో కట్టి ఉంచటం తో అడవి ఏనుగు వాటిపై దాడికి దిగింది. అక్కడే ఉన్న ఏనుగుల మావటీలు పేలుడు టపాకాయలు పేల్చి మదపు టేనుగును అటవీ ప్రాంతంలోకి మళ్లించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ ఏనుగుల సంరక్షణ కేంద్రానికి వచ్చి పరిశీలించారు. సోలార్ కంచెను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. మదపు టేనుగులు కేంద్రంలోకి ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. స్వల్ప గాయాలైన ఏనుగుకు చికిత్స అందించాలని తెలిపారు. కాగా గుంపు నుండి వేరు పడిన ఒంటరి మదపు టేనుగు శుక్రవారం రాత్రి పది గంటల సమయం లో ననియల తండా సమీపంలోకి రాగా అటవీ సిబ్బంది, గ్రామస్తులు టపాకాయలు పేల్చి దాన్ని అటవీ ప్రాంతంలోకి తరిమారు. ఎమ్మెల్సీ వెంట వైసిపి మండల అధ్యక్షుడు బాబు రెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జడ్పిటిసి నితిన్ రెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, జనార్ధన్ రెడ్డి, బోర్వెల్ చెంగారెడ్డి, అటవీ శాఖ అధికారులు ఉన్నారు.

బలిజలకే చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సీటు కేటాయించాలి

ఆత్మీయ సమావేశంలో బలిజల ఏకగ్రీవ తీర్మానం



ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : రానున్న ఎన్నికల్లో చిత్తూరు శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే సీటును బలిజ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తు లకు కేటాయించాల్సిందేనని బలిజ కులస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానికంగా ఉన్న ప్రైవేటు ఫంక్షన్ హాలులో బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు హాజరై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గ పరిధిలో చిత్తూరు నగరంతో పాటు, అనుబంధంగా ఉన్న గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాల్లో అధిక సంఖ్యలో బలిజ కులస్తులు ఉన్నారని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సామాజిక పరంగా అధికంగా ఉన్న బలిజలు అన్ని రాజకీయ పార్టీలు బి - ఫారంలు ఇవ్వాలన్నారు. రాజకీయ పార్టీలకి తమ డిమాండ్ ను తెలిపేందుకు ఆయా రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్న తమ బలిజ కులస్తులందరూ ఐక్యంగా సిద్ధం అవుతున్నట్లు నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన కాపు భవన్ స్థలాన్ని కొంతమంది కబ్జా చేస్తున్నారని, కబ్జాకు గురవుతున్న కాపు భవన్ స్థల వివాదాన్ని పరిష్కరించే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ముఖ్య బలిజ నాయకులు డీకే బద్రీనారాయణ, జేఎంసి శివ, కాజూరు బాలాజీ, కటారి హేమలత, బలిజ సంఘం నాయకులు వినాయక బాలాజీ, ఆరని తులసి, నరసింహులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా తమ కులానికి చెందిన వ్యక్తులకు అవకాశం ఇస్తేనే తామంతా కష్టించి పనిచేసి ఆయా పార్టీల అభ్యర్థులను గెలి పించేందుకు సహకరిస్తామని స్పష్టం చేశారు. బలిజ యువత పూలచందు, కాజూరు రాజేష్, రెడ్డిగుంట కిషోర్, దేవినేని యశ్వంత్, రామ్మూర్తి, అగ్రహారం వెంకటేష్, సతీష్, యుగంధర్, కొలాకిరణ్, రమేష్, గల్లా రూపేష్, హరీష్, ప్రశాంత్, కిషోర్, ధీరజ్ తోపాటు చిత్తూరు నగరం, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాలకు చెందిన బలిజ కులస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

హత్య కేసులో మహిళకు జీవిత ఖైదు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చీటిమాటికి అనుమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్న భర్తను హత్య చేసిన నీలమ్మకు జీవిత ఖైదు విధిస్తూ ఒకటవ అదనపు న్యాయమూర్తి శుక్రవారం తీర్పును వెలువరించారు. కేసు వివరాల మేరకు కుప్పం మండలంలోని రామచంద్ర రోడ్ లో నివాసముంటున్న నీలమ్మ భర్త నాగరాజు, భర్త కు భార్య పై అనుమానం కారణంగా ఆమెను రోజూ వేధిస్తున్నాడని 2016, ఫిబ్రవరి 5 వ తేదీ ఇంట్లోనే రాత్రి సమయంలో నాగరాజును నిద్రిస్తున్న సమయంలో తాడును అతని మెడకు బిగించి చంపేసింది. నాగరాజు తమ్ముడు మంజునాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఆర్ నెం:18/2016 యు/ఎస్ 302 ఐపిసి ఆఫ్ కుప్పం యుపిఎస్ కింద అప్పటి ఎస్ఐ వెంకట చిన్న కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అప్పటి చిత్తూరు , కుప్పం ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌ని విచారణ అధికారిగా నియమించగా అదే ఏడాది ఫిబ్రవరి 25వ తేదీనిందితురాలిని కుప్పం రైల్వే స్టేషన్ వద్ద అరెస్ట్ చేసి దర్యాప్తు నిమిత్తం రిమాండ్ కు పంపించారు. ఈ కేసు విచారణ పూర్తి అయి శుక్రవారం తీర్పు ఇచ్చారు. తీర్పులో భాగంగా నిందితురాలు నీలమ్మ కి 1వ అడిషనల్ సెషన్ కోర్టు జడ్జ్ జీవిత ఖైదు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో నిందితురాలికి శిక్ష పడేందుకు కృషి చేసిన కల్లూరు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లోకనాథ రెడ్డి , కోర్టుకు సాక్షులను సకాలంలో హాజరు పరచిన కోర్టు పర్యవేక్షణ హెడ్ కానిస్టేబుల్ చిరంజీవి, కోర్ట్ కానిస్టేబుల్ శేఖర్ లను చిత్తూరు ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

కర్నాటక మద్యం స్వాధీనం- వ్యక్తి అరెస్ట్



ప్రజాశక్తి-యాదమరి: కర్నాటక మద్యం విక్రేతను అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కాశిరాళ్ల గ్రామంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న 43కర్నాటక మద్యం బాటిళ్లు సీజ్ చేసినట్లు చెప్పారు. ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యం విక్రేత వెంకటేష్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు వివరించారు. కేసు దర్యాప్తులో ఎస్ఐ మోహన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE COURT PALAMANER.
HMOP NO. 51 OF 2023

BETWEEN:
N. Ananda, S/o N. Sreeramulu ages about 31 years, Hindu, S.C.by caste, residing at Door No. 6-279/2, Gudiyatham Road, Near Fire Station, Palamaner Town, Post & Mandal, Chittoor District, A.P. Cell : 9701825958. Aadhar No. 5691 6901 8575 No. E. Mail Address ......Petitioner
AND
Smt. M. Bindu, W/o N. Ananda, D/o & C/o Late M. Rajasekhar, aged about 23 years, Hindu, S.C.by caste, Residing at Door No. 19-4-19/A, STV Nagar, Tirupathi, Town, Post and Mandal, Chittoor District, A.P. Pin : 517 501. Aadhar No. 9795 4221 7154. No. Email Address. .... Respondent

The Petitioner filed the above HMOP No. 51/2023 for Dissolution of the Marriage of the Petitioner and the Respondent on 28-02-2020 by way of disvorce and the above case is posted to 14-12-2023, to take Notice and to the objections if any otherwise the matter will be decided exparte one.
Date : 08-12-2023.
Sri. B.S. Ashok Kumar, B.Com., LL.B.,
K.S. Rajendra Prasad,
Advocates Palamaner.

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No. 226 of 2023
O.S.No. 06 of 2020

Between:
G.Govinda Reddy ...Petitioner/Plaintiff
And:
G.Venkatesulu Reddy & another ...Respondents/Defendants
SUMMONS TO THE RESPONDENTS
To
1) G. Venkatesulu Reddy, S/o Late G.Anjaneyulu Reddy, aged about 48 years
2) G.Narasimha Reddy, S/o Late G.Anjaneyulu Reddy,aged about 43 years, Both are R/at Reddepalli Village, Bukkapatnam,Panchayat,Varathuru Post, G.D.Nellore Mandal, Chittoor District.
Sir, Please take notice that the above named petitioner filed the above I.A against you and another pleased to pass a final decree in accordance with preliminary decree for division of the schedule mentioned properties into three equal shares taking in to consideration and above I.A. is posted for your appearance before the Hon'ble court on **08.01.2024.** . Please be present on the said date before the said court at about **10-30 A.M** either in person or through an advocate and to raise objections, if any, failing which the matter will be decided expate in your absence.
Sd/-K.SATHYA MOORTHY
Advocate,Chittoor
Place : Chittoor Date: 07-12-2023

IN THE COURT OF THE I[ST] ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No. 509 of 2021

Between:
P.Vijayakumar ...Plaintiff
And:
K.Gunaseelan ...Defendants
SUMMONS TO THE DEFENDANT
K.GUNASEELAN,
S/o K.Govindaswamy,
Employee,
R/at Chinna Kalikiri Village and Post,
Penumur Mandal,
Chittoor District
Sir, Please take notice that the above named plaintiff filed the above suit as against you for recovery of suit amount with future interest and costs basing on the suit promissory note executed by you in favour of the plaintiff and the above suit is posted to **29-12-2023** for your appearance. Please be present onthe said date at about **10.30 A.M** and to raise objections either in person or through an advocate,failing which the matter will be decided as exparte in your absence.
Sd/-K.PATTABHI REDDY
Advocate for Plaintiff
Place : Chittoor Date: 08-12-2023